క్లుప్తంగా

రామలింగేశ్వరునికి నంది వాహనసేవ



నంది వాహనంపై స్వామి, అమ్మవారు

పొదలకూరు : మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పొదలకూరులోని కామాక్షితాయి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవారు శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నంది వాహనంపై ఊరేగారు. పొదలకూరు రైతు సంఘం ఉభయకర్తలుగా వ్యవహరించి కనుల పండువగా గ్రామోత్సవం గావించారు. ఈ సందర్భంగా బాణసంచా, తప్పెట్లు తాళాలతో పట్టణం మారుమోగింది.

నేడు స్వామి అమ్మవార్ల కల్యాణం

కామాక్షితాయి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరుగుతుందని ప్రధానార్చకుడు ప్రసాద్ స్వామి తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

నేత్రపర్వంగా గిన్నెభిక్ష



పురవీధుల్లో ఊరేగుతున్న ఆదిదేవుడు

పట్టణంలోని కామాక్షితాయి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆదిదేవుని గిన్నెభిక్ష మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. పురవీధుల్లో అర్చకులు గిన్నెభిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సంఘం వారు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నేతలు పీబీఎస్ ప్రసాద్‌స్వామి, ఎం.రాజశేఖర్, గోపాలకృష్ణమాచార్యులు, కృష్ణమూర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం



కొడవలూరు : మండలంలోని గండవరంలో ఉదయకళేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఆలయ సమీపంలో కల్పవృక్ష సొసైటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల్లో అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నట్లు సొసైటీ ఫౌండర్ ఎన్.సునీతారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, రాజ్యలక్ష్మి, జ్యోతి, అపర్ణ, నీలిమ, తులసి పాల్గొన్నారు.

జేసీ పరిశీలన



ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్న జేసీ సేతుమాధవన్

కోవూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.సేతుమాధవన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వివరాలను పరిశీలించారు. సెక్టోరియల్ అధికారులకు శిక్షణ పూర్తయిందా.. వారంతా కేటాయించిన రూట్లలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారా.. ఎలక్షన్ కమిషన్ సూచించిన మేరకు వసతులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అదేవిధంగా వచ్చిన క్లెయిమ్స్‌ను ఎప్పటికప్పుడు పారదర్శకంగా పరిశీలిస్తున్నారా.. అనే విషయాలపై కూడా ఆరా తీశారు. ప్రతి బీఎల్వో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో వచ్చిన క్లెయిమ్‌లను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు ఉన్నారు.

ఐదేళ్లలో విప్లవాత్మక సంస్కరణలు



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి మహిళకు నీటి బిందె అందజేస్తున్న మంత్రి కాకాణి

- అభివృద్ధి, సంక్షేమం చూసి ఆశీర్వదించండి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మనుబోలు : గత ఐదేళ్ల పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం, అభివృద్ధి, సంక్షేమాన్ని చేతల్లో చూపించాం.. జరిగిన మేలును చూసి ఆశీర్వదించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో రూ.64 లక్షలతో నిర్మించిన సైడు డ్రెయిన్లు, రూ.23 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌లకు మంత్రి కాకాణి శనివారం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తమ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతి కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఓ వైపు పేదల జీవితాలను మెరుగు పరిచేందుకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. పేద పిల్లలకు మెరుగైన భవిష్యత్తు ఉండాలన్న ఉద్దేశంతో నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటుకు దీటుగా తీర్చిదిద్దామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు రూ.3 వేలు చేసి ప్రతినెలా 1వ తేదీన చేరుస్తున్నామన్నారు. పొదుపు మహిళల బకాయిలను నాలుగు విడతల్లో వారి ఖాతాల్లో జమ చేశామని, 45 ఏళ్లు దాటిన మహిళలకు నాలుగు విడతల్లో రూ.75 వేలు అందజేశామని తెలిపారు. కరోనా కష్టకాలంలో సైతం ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా సమర్థవంతంగా కొనసాగించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిది అని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ గత టీడీపీ పాలనను ఇప్పటి తమ పాలనను బేరీజు వేసుకుని నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు సూచించారు. అంతకుముందు మంత్రి కాకాణికి కొమ్మలపూడి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. హైవే నుంచి గ్రామం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. క్రేన్ సాయంతో భారీ పూలమాలలతో కాకాణికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ బందిల వేణుగోపాల్, ఎంపీపీ గుండాల వజ్రమ్మ, ఎంపీటీసీ శిరీష, పార్టీ నేతలు చెందులూరు శ్రీనివాసులు యాదవ్, గుర్రం ప్రభాకర్, ఉమాదేవి, గోళ్ల ప్రభాకర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, గుండాల ఆదినారాయణ, దాసరి భాస్కర్‌గౌడ్, మందల వెంకటశేషయ్య, గుంజి రమేష్, ముంగర రవీంధర్‌రెడ్డి, ఏలూరు బాస్కర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ పాల్గొన్నారు.

నేత్రపర్వం.. శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణాన్ని జరిపిస్తున్న వేద పండితులు

మనుబోలు : మహా శివరాత్రిని పురస్కరించుకుని మనుబోలులోని భగవాన్ శ్రీవెంకయ్య స్వామి ఆలయ ఆవరణలో శివపార్వతుల కల్యాణాన్ని శుక్రవారం అర్ధరాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని, పరిసరాలను విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. చెరకు గడలు, వివిధ రకాల పుష్పాలతో కల్యాణ మండపాన్ని తీర్చిదిద్దారు. అర్చకుడు శ్రీనివాసులు మంత్రోచ్చారణల మధ్య శివపార్వతులకు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి ఎదురెదురుగా ఉంచి ఎదుర్కోలు నిర్వహించారు. మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గుండుబోయిన వెంకటేశ్వర్లు, సురేష్, బొర్రా మోహన్, వెంకటరావు కుటుంబ సభ్యులు ఉభయదాతలుగా వ్యవహరించారు. లింగోద్భవ అభిషేకానికి మేకల యోగేశ్వర్రావు ఉభయకర్తగా వ్యవహరించారు. ఆలయం వద్ద భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

శివపార్వతుల ఉత్సవం

కండలేరు ఒడ్డున వెలసిన కామాక్షితాయి సమేత సంగమేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణం అనంతరం నూతన దంపతులను శుక్రవారం రాత్రి బుజాలపై మోసుకుంటూ మనుబోలు శివాలయానికి తీసుకొచ్చారు. అడుగడుగునా కొబ్బరికాయలు, పూలు పండ్లను నైవేద్యంగా సమర్పించి భక్తులు మంగళ హారతులు పట్టారు.

• సాగరతీరంలో కోలాహలం



కృష్ణపట్నం తీరంలో సముద్ర స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

పొదలకూరు (ముత్తుకూరు) : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాగరణ చేసిన భక్తులు శనివారం ఉదయం కృష్ణపట్నం తీరంలో సముద్ర స్నానాలు ఆచరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. దీంతో రామనగర్, ఆర్కాట్‌పాళెం రోడ్డులో వాహనాల రద్దీ ఏర్పడింది. సముద్రతీరం కిక్కిరిసిపోయింది. వేకువజాము నుంచి భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ఇసుకతో శివలింగాలను రూపొందించి పూజలు చేశారు. మండుటెండలో సైతం మధ్యాహ్నం వరకు భక్తుల రాకపోకలు కొనసాగాయి.

మైపాడు బీచ్‌లో..

ఇందుకూరుపేట : ప్రముఖ పర్యాటక కేంద్రం మైపాడు బీచ్‌లో భక్తుల కోలాహలం నెలకొంది. మహాశివరాత్రి సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. తీరంలో ఉన్న మల్లికార్జున స్వామి, ద్వాదశ జ్యోతిర్లింగాలయాల్లో అభిషేకాలు, పూజలు జరిపి స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి సేదతీరారు. దీంతో మైపాడు-నెల్లూరు రహదారి వాహనాలతో రద్దీగా మారింది.

జనసంద్రమైన కాటేపల్లి తీరం

తోటపల్లిగూడూరు : ప్రముఖ పర్యాటక ప్రాంతం కాటేపల్లి సాగరతీరం శనివారం జనసంద్రమైంది. భక్తుల పుణ్యస్నానాలతో పులకించిపోయింది. మహాశివరాత్రిని పురస్కరించుకుని కాటేపల్లిలోని కామాక్షితాయి సమేత చంద్రశేఖరస్వామి ఆలయానికి శుక్రవారం రాత్రి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో జాగరణ చేశారు. శనివారం వేకువజామున కాటేపల్లి సముద్రతీరంలో పుణ్యస్నానాలు చేశారు. అనంతరం ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తిరుగు పయనమయ్యారు. ఎస్సై జంపానికుమార్ తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.



ఇందుకూరుపేట : మైపాడు తీరంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



తోటపల్లిగూడూరు : కాటేపల్లి తీరంలో భక్తుల కోలాహలం

వైద్యశాఖ ఉద్యోగుల సంబరాలు

నెల్లూరు(దర్గామిట్ట): వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఏళ్లుగా పనిచేస్తూ ప్రస్తుతం రెగ్యులరైన ఉద్యోగులు కలెక్టరేట్ ఆవరణలోని రెవెన్యూ అసోసియేషన్ భవన్‌లో సంబరాలను శనివారం జరుపుకొన్నారు. నియామక పత్రాలను అందుకోనున్న 115 మంది హెల్త్ అసిస్టెంట్లు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లకు ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్, హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు, జిల్లా జనరల్ సెక్రటరీ దేవిరెడ్డి రమణారెడ్డి తదితరులు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంచి మనస్సుతో ఉద్యోగులను క్రమబద్ధీకరించారని చెప్పారు. అనంతరం ఉద్యోగులను హంస అసోసియేషన్లోకి ఆహ్వానించారు. హంస జిల్లా ప్రధాన కార్యదర్శి కమల్‌కిరణ్, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ శేషగిరిరావు, జిల్లా ఉపాధ్యక్షులు మురళి, జలీల్ అహ్మద్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌లపై డీటీ ఆరా



వివరాలను పరిశీలిస్తున్న డీటీ ఇలియాజ్

కోవూరు : మండలంలోని ప్రధాన సచివాలయాల్లో జరుగుతున్న పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ శనివారం ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ నిరంజన్

కోవూరు : దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న వారు మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదని ఇనమడుగు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ పంచాయతీలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సై మృతికి సంతాపం

నెల్లూరు(క్రైమ్): గుంటూరు జిల్లా చేబ్రోలు వద్ద విధుల్లో ఉండగా గుండెపోటుకు గురై గుంటూరు సీసీఎస్ ఎస్సై డేవిడ్‌దాస్ మృతి చెందారు. ఏపీ పోలీస్ అధికారుల సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీహరి, జిల్లాకు చెందిన పలువురు పోలీస్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గూడూరులోని గాంధీనగర్‌కు చెందిన డేవిడ్‌దాస్ జిల్లాలో పనిచేశారు. ఆయన అంత్యక్రియలను గూడూరులో ఆదివారం నిర్వహించనున్నారు.

కమనీయం.. ఉదయకళేశ్వరుని కల్యాణం



గంగా పార్వతి సమేత ఉదయకళేశ్వరస్వామి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

కొడవలూరు : మండలంలోని గండవరంలో ఉన్న గంగా పార్వతి సమేత ఉదయకళేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి నిర్వహించిన స్వామి, అమ్మవార్ల కల్యాణ మహోత్సవం కమనీయంగా సాగింది. బండారు తులసి మల్లికార్జున శర్మ కల్యాణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివార్ల కల్యాణాన్ని వీక్షించి కానుకలు సమర్పించారు. అనంతరం గజవాహనంపై కొలువుదీరిన స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీనాక్షి నృత్యాలయ ఆర్ట్ అకాడమీ వారు చేసిన సంగీత విభావరి, కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి. చివరిగా స్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం గావించారు. ఆలయ ఈఓ బండి శాంతయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు రామిరెడ్డి రాజేష్‌రెడ్డి, వాసిపల్లి వినయ్‌కుమార్‌రెడ్డి, పి.మధు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



కూచిపూడి నృత్య ప్రదర్శన

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



గృహసారథులకు బుక్‌లెట్లు అందజేస్తున్న నాయకులు

తోటపల్లిగూడూరు : వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా గృహసారథులు పనిచేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్రబాబు పేర్కొన్నారు. మండలంలోని కోడూరు బిట్-1, కోడూరు బిట్-2 సచివాలయాల్లో 'మేము సిద్ధం -మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు మేలు చేస్తోందని, దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఇపనాక రమేష్‌రెడ్డి, నాయకులు మాచిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మారంరెడ్డి బుజ్జిరెడ్డి, ఆగాల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న నాయకులు

- మనుబోలులో ఇంటింటి ప్రచారం

మనుబోలు : గడిచిన ఐదేళ్లలో ప్రతి హామీని నెరవేర్చి అన్నిరకాలుగా ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీని ప్రజలు ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. 'కాకాణి కోసం మేము సిద్ధం' పేరిట మనుబోలు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామదేవత మనుబోలమ్మ ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి హామీని నెరవేర్చి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ స్థానిక సమస్యలను పరిష్కరించారన్నారు. ఆయనకు ప్రజలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, అనమాల ప్రభాకర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీంధర్‌రెడ్డి, ఏలూరు భాస్కర్‌రెడ్డి, చలగల దయాకర్, తుపాకుల గిరి తదితరులు పాల్గొన్నారు.

గెలుపుపై ఆశల్లేక బాబు పొత్తులు



వెంకటాచలం : వైఎస్సార్‌సీపీలోకి చేరిన 150 కుటుంబాల వారితో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మనుబోలు : పార్టీలో చేరిన వారితో మంత్రి కాకాణి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం : ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో గెలుపుపై ఆశలు లేవని, అందుకే పొత్తులకు ఆరాట పడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడ్లూరువారిపాళెం గ్రామంలో శనివారం రాత్రి టీడీపీ నేత మారెంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డితో పాటు 150 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మంత్రి కాకాణి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముందుగా యువకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి కాకాణి మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర చరిత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. చంద్రబాబు పాలనలో ఏ ఒక్క వాగ్దానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసిన దాఖలాల్లేవని విమర్శించారు. చంద్రబాబు గెలుపునకు, సర్వేపల్లిలో సోమిరెడ్డి టిక్కెట్‌కు గ్యారెంటీ లేదని, ప్రజలకు ఏం ష్యూరిటీ ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఒక ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉంటే రూ.15 వేలు వంతున ముగ్గురికి కలిపి రూ.90 వేలు ఇస్తామని లోకేశ్ చెప్పడం మోసం కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు తనపై తనకు నమ్మకం లేకనే జనసేన, బీజేపీలతో కలిసి ఎన్నికలకు సిద్ధమవుతున్నాడని, 2014 ఎన్నికల్లో ఈముగ్గురు కలిసి ప్రజలను మోసం చేశారని, మరోసారి ఈ కలయికను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకటశేషయ్య, పార్టీ మండల కన్వీనర్ మోహన్ నాయుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు ఈపూరు రజనీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు దువ్వూరు చంద్రారెడ్డి, రాజాగౌడ్, సురేంద్ర, హరినాథ్ పాల్గొన్నారు.

వంద కుటుంబాలు పార్టీలో చేరిక

మనుబోలు : రాబోయే ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొమ్మలపూడిలో ఎంతో కాలంగా టీడీపీలో కొనసాగుతున్న వంద కుటుంబాలు శనివారం మంత్రి కాకాణి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చూసి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం కాకాణి మాట్లాడుతూ కొమ్మలపూడిలో టీడీపీ దాదాపుగా తుడిచిపెట్టుకుపోయినట్లే అని తెలిపారు. సర్వేపల్లిలో టీడీపీ తరఫున ఎవరు పోటీ చేసినా డిపాజిట్లు దక్కే పరిస్థితి లేదని ఆ పార్టీ నేతలే నిర్వేదంలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బందెల వేణుగోపాల్, ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీటీసీ శిరీష, స్థానిక నేతలు చెందులూరు శ్రీనివాసులు యాదవ్, గుర్రం ప్రభాకర్, ఉమాదేవి, గోళ్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులున్నారు.